క్లుప్తంగా

అట్రాసిటీ కేసుపై విచారణ



విచారణ జరుపుతున్న డీఎస్పీ వెంకటరమణ

ఉదయగిరి: మండలంలోని గండిపాళెంకు చెందిన గొల్లపల్లి జార్జ్ ఫిర్యాదు మేరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై శనివారం కావలి డీఎస్పీ వెంకటరమణ విచారణ చేపట్టారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన జార్జ్‌ను గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు అవమానకరంగా మాట్లాడారు. జార్జ్ ఉదయగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయన వెంట సీఐ గిరి బాబు, దుత్తలూరు ఎస్సై ప్రభాకర్ ఉన్నారు.

తహసీల్దారు బాధ్యతల స్వీకరణ



తహసీల్దారు నాగరాజు

సంగం: సంగం తహసీల్దారుగా వై.నాగరాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సిబ్బంది సహకారంతో కృషి చేస్తానన్నారు.

ఆర్టీసీ మెకానిక్ హఠాన్మరణం



చాంద్ బాషా మృతదేహం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో డిప్యూటీ మెకానిక్‌గా పనిచేస్తున్న చాంద్‌బాషా (53) బస్సులో ప్రయాణిస్తూ శుక్రవారం రాత్రి హఠాన్మరణం చెందారు. దీంతో ఆర్టీసీ డిపోలో విషాదఛాయలు అలుముకున్నాయి. చాంద్‌బాషా సెలవుపై రెండు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లారు. వ్యక్తి గత పనులు చూసుకుని తిరుగు ప్రయాణంలో ఆత్మకూరు డిపో బస్సు ఎక్కాడు. బస్సు బయలుదేరిన కొంత సేపటికే తాను కూర్చున్న సీటులో నోటిలో నురగలు కక్కుతుండడాన్ని గమనించిన ప్రయాణికులు గమనించడంతో సమీపంలోని ఆస్పత్రి వద్దకు తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్లు ధ్రువీకరించారు. మృతుడు స్వగ్రామం సోమశిలకు తీసుకెళ్లారు. శనివారం ఆర్టీసీ ఆత్మకూరు డిపో మేనేజరు కరీమున్నీసా, ఏఎంఎఫ్ వర్మ, పలు ఆర్టీసీ సంఘాల నాయకులు, కార్మికులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. చాంద్‌బాషా మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి తనిఖీలు



అశ్వనీపురంలో వైద్య సేవలపై ఆరా తీస్తున్న డాక్టర్ ప్రశాంత్ తదితరులు

ఆత్మకూరురూరల్: మండలంలోని మహిమలూరు పీహెచ్‌సీ పరిధిలో వాశిలి, దేపూరు, అశ్వనీపురం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, నివాస గృహాలను ఆర్‌బీఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ ప్రశాంత్ తన బృందంతో కలిసి శనివారం క్షేత్ర పరిశీలన చేశారు. విద్యార్థులకు, చిన్నారులకు ఫ్లోరోసిస్ లక్షణాలు ఉన్నాయా అని ఆరా తీశారు. జిల్లా నోడల్ అధికారి సుధీర్ కుమార్, ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ దివ్య, హసిని, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అనూషాకుమారి, ఎంపీహెచ్‌ఓ మల్లెంకొండయ్య, వైద్య సిబ్బంది సుగుణ, నాగేశ్వరి, జిలానీ బాషా పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలపై ఆర్డీఓకు వినతి



ఆత్మకూరురూరల్: ఆత్మకూరులోని పాముల (బీసీ-ఏ) కులస్తుల్లో కొందరికి ఎరుకల (ఎస్టీ) కులస్తులుగా ఇటీవల అధికారులు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారని, వీటిని రద్దు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఆలిండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు నల్లగొండ్ల శివకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు ఆర్డీఓ కరుణకుమారి, ట్రైనీ కలెక్టర్ విద్యాధరిలను కలిసి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దాసరి పోలయ్య, కట్టా వెంకటేశ్వర్లు, తిరుపతి, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటార్ల చోరీ

ఆత్మకూరురూరల్: మండలంలోని బండారుపల్లిలో నలుగురు రైతులకు చెందిన ఐదు వ్యవసాయ మోటార్లు చోరీకి గురయ్యాయని ఆత్మకూరు పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. గడ్డం ఆనంద్, మాలకొండయ్య, ఓబు నరసయ్యలకు చెందిన మోటార్లు శుక్రవారం రాత్రి ఆగంతకుడు అపహరించుకెళ్లాడని పక్కనే ఉన్న మరో ఐదు మోటార్లు ఊడిరాకపోవడంతో అక్కడే వదిలేసి మరికొన్నింటిని ధ్వంసం చేశాడు. ఆత్మకూరు ఎస్సైలు ముత్యాలరావు, రాజేష్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి గడపకు ప్రభుత్వ పథకం

• ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత దేశ చరిత్రలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బట్రకాగోల్లు, పురిణి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పురిణిలో ఎమ్మెల్యేను గుర్రంపై ఎక్కించి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సుపరిపాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ప్రవేశ పెట్టారాన్నారు. ఈ రెండు వ్యవస్థలతో పథకాల్లో పారదర్శకత ఏర్పడిందన్నారు.



లేవలేని వృద్ధురాలికి కూర్చోని సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

గడపగడప నిధులతో ప్రాధాన్యత క్రమంలో అత్యవసరమైన పనులు గుర్తించి చేయిస్తామన్నారు. సుపరిపాలన అందిస్తూ, చెప్పిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కల్లబొల్లి కబుర్లు, మాటలు చేప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, సర్పంచ్ సల్లా శ్రీనివాసులు, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, సాధక్ రెడ్డి, ఉస్మాన్, ఊటు శ్రీకాంత్ రెడ్డి, నిమ్మల భాస్కర్, మనోహర్, సుధ, కాకు వెంకటేశ్వర్లు, వడ్లపూడి మస్తానయ్య, పెయ్యల మల్లికార్జున, మేకల సురేష్, సల్లా సోమశేఖర్, తాండ్ర మల్లి, షేక్ సాబ్జాన్, షేక్ కాలేషా, షేక్ కరీంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



వన్నెవారిపాళెంలో వర్షంలోనూ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్తున్న రాజారెడ్డి

• ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి

వింజమూరు (ఉదయగిరి): రాష్ట్రంలో పేద సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఉదయగిరి సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి (రాజారెడ్డి) అన్నారు. వింజమూరు మండలంలోని కాటేపల్లి, బీసీకాలనీ, వన్నెవారిపాళెంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వాన జల్లులు పడుతున్నా విరామం ఇవ్వకుండా గొడుకు పట్టుకొని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి మేలు చేయడమే లక్ష్యంగా గడప గడపకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నట్లు చెప్పారు. అందుకే ప్రజలు ఆదరిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫార్సు మేరకే టీడీపీ వారికి మాత్రమే పథకాలు అందేవి, మిగతా పార్టీల వారికి పథకాలు వచ్చిన దాఖలాలు లేవు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అందరికి ఫలాలు అందుతున్నాయన్నారు. కాటేపల్లిలో ఓ మహిళ భూ సమస్య గురించి రాజారెడ్డి దృష్టికి తేగా వెంటనే రెవెన్యూ ఆర్ఐతో మాట్లాడి పరిష్కారించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారుతో ముచ్చటించారు. ముందుగా బీసీకాలనీలో అంజనేయస్వామిని దర్శించుకున్నారు. కాటేపల్లి సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాజారెడ్డిపై పూల వర్షం కురించారు. బాణసంచా బ్యాండ్ మేళంతో ఘన స్వాగతం పలికారు. పార్టీ మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి, నేతలు గువ్వల కృష్ణారెడ్డి, ముద్దూరి బాబు, చిన్ని కృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, బండి కృష్ణారెడ్డి, మలిరెడ్డి విజయరెడ్డి, ఎం.గురుప్రసాద్, ఎం.బ్రహ్మారెడ్డి, బి.విజయ్‌రెడ్డి, నేరెడుపల్లి శ్రీను, లెక్కల సుధాకర్‌రెడ్డి, అంకినపల్లి నారసింహారెడ్డి ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో 50 కుటుంబాల చేరిక

అల్లూరు: బోగోలు మండలం కొత్త బంగారుపాళానికి చెందిన టీడీపీ వర్గంలోని 50 కుటుంబాలు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మండలంలోని బట్రకాగోల్లులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వద్దకు కొత్త బంగారు పాళానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కుర్రు రోశయ్య, కుర్రు తిరుపతి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన ముఖ్య నాయకులు చిన్నంగారి వెంకటేశ్వర్లు, వాయిల సుబ్బారావు, కొండూరు వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్లు, కుర్రు నరసింహ, కె పోలయ్య, మామిడి గోపాల్, పి యానాది, రాజు కె.రమేష్ 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరడంతో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరణంగా స్వాగతించారు. పురిణికి చెందిన మరో 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారన్నారు. త్వరలోనే ఎంతో మంది టీడీపీకి చెందిన వారు వైఎస్సార్‌సీపీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

జగనన్న లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పన

ఉదయగిరి: మండలంలోని గండిపాళెంలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య శనివారం తెలిపారు. లేఅవుట్‌లోని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మండల పరిషత్ నిధులు రూ.4.30 లక్షలతో లేఅవుట్‌లో బోరు, పైప్‌లైను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం విద్యుత్‌లైన్లు, స్తంభాలు ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం ఉన్న లేఅవుట్‌లో 40 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారన్నారు. త్వరలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి ఆధ్వర్యంలో లేఅవుట్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు.



లేఅవుట్‌లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు

సెమిస్టర్-2 పుస్తకాల పంపిణీ



కలిగిరి: సెమిస్టర్-2 పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ సురేష్, ఉపాధ్యాయులు



పుస్తకాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కలిగిరి: కలిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సెమిస్టర్-2 పుస్తకాలను ఎంఈఓ సురేష్ శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 69 పాఠశాలల విద్యార్థులకు 9,581 పుస్తకాలను అందించామన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగంలో..

సంగం: మండలంలోని తరుణవాయి పాఠశాలలో విద్యార్థులకు శనివారం సెమిస్టర్-2 పుస్తకాలను హెచ్ఎం శ్రీనివాసులు అందజేశారు. పాఠశాలలోని 140 మంది విద్యార్థులకు సెమిస్టర్-2 పుస్తకాలను అందజేసినట్లు వివరించారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు కౌన్సిలర్ల వినతి



మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మకు వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

ఆత్మకూరురూరల్: తమ వార్డుల్లో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆత్మకూరు మున్సిపల్ 18, 20వ వార్డుల కౌన్సిలర్లు గంధళ్ల వేణు, సూరా భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారపు వెంకట రమణమ్మను కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణం, పబ్లిక్ ట్యాప్‌ల ఏర్పాటు తదితర సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు.

రూ.151 కోట్ల పొగాకు వేలం

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో శనివారం నెల్లూరుపాళెం క్లస్టర్‌కు చెందిన రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన బేళ్లతో కలిపి ఇప్పటి వరకు రూ.151,77, 31,288 విలువైన రైతుల ఉత్పత్తులు పొగాకు వేలంలో కొనుగోలు చేశామని వేలం నిర్వహణ అధికారి జి రాజశేఖర్ తెలిపారు. ఈ ఏడాది వేలం ప్రారంభం నుంచి రైతులకు ఆశాజనకంగా ధరలు కొనసాగడంతో పొగాకు విక్రయాలు ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా కొనసాగాయన్నారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.251, అత్యల్ప ధర రూ.150, సగటు ధర రూ.204.37 చొప్పున రైతులకు దక్కిందని ఆయన తెలిపారు.

రేపు గడపగడపకు మన ప్రభుత్వం

కొండాపురం: మండలంలోని గానుగపెంట పంచాయతీలో సోమవారం మధ్యాహ్నం నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి

ఆత్మకూరురూరల్: విద్యార్థులు చదువుతో పాటు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన చట్టాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న రక్షణ చర్యలపై అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు మేజిస్ట్రేట్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ అన్నారు. స్థానిక ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. సబ్‌జైలును సందర్శించి ఖైదీలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. న్యాయవాదులు ఎం.వెంకటేశ్వర్లు, తోకల తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై రైతులకు అవగాహన

ఆత్మకూరురూరల్: డీసీసీబీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వెన్నవాడ సొసైటీ పరిధి గండ్లవీడులో రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. సహకార బ్యాంకు ద్వారా రైతులకు అందిస్తున్న రుణాలు, ఇన్సూరెన్స్, ఖాతాదారుల డిపాజిట్లకు వడ్డీ రేట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆత్మకూరు బ్రాంచ్ చీఫ్‌మేనేజరు శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు కొల్లి శ్రీహరి, సూపర్‌వైజర్లు జనార్దన్‌రెడ్డి, సురేష్, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో 24,950 సీసీఆర్‌సీ కార్డులు లక్ష్యం

• జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు

సంగం: జిల్లాలో ఈ ఏడాదిలో 24,950 మంది కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, సీసీఆర్‌సీ కార్డులు పొందిన రైతులకు ఈ క్రాప్ నమోదు చేస్తే ప్రభుత్వం అందజేసే అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు తెలిపారు. శనివారం ఆయన సంగం సచివాలయంలోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నమోదు, ఈ క్రాప్ బుకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొలాల్లో వీఏఏలు చేస్తున్న ఈ క్రాప్‌ను స్వయంగా పరిశీలించి ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రతి రైతు ఈకేవైసీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.



ఈఈ క్రాప్ బుకింగ్‌పై సిబ్బందితో చర్చిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు

జగనన్న సురక్షకు జనామోదం



ఆత్మకూరు రూరల్: మురగళ్లలో



మర్రిపాడు మండలం కంపసముద్రంలో..



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం



చేజర్ల: వావిలేరులో..



ఉదయగిరి: జి.చెరువుపల్లిలో..



దుత్తలూరు: సోమలరేగడలో..



వరికుంటపాడు: రామాపురంలో..



వింజమూరులో..

ఆత్మకూరురూరల్: సచివాలయాల్లో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం జనామోదం పొందిందని మురగళ్ల సర్పంచ్ పువ్వాడి హరిత అన్నారు. మురగళ్లలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్, ఈఓపీఆర్‌డీ ఉషారాణి, ఏఓ శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం వెంకాయమ్మ, ఉపాధి హామీ ఏపీఓ శిరీష, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, వీఆర్ఓ ఖాజారంతుల్లా, నాయకులు తోడేటి అశోక్, పువ్వాడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

1,550 సర్టిఫికెట్ల అందజేత

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మండలంలోని కంపసముద్రంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో 1,560 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, తహసీల్దారు ఆనందరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్, బూదవాడ, భీమవరం సొసైటీ అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి, సోమల మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బోయిళల రాజారెడ్డి, చెన్ను శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

దువ్వూరులో..

సంగం: మండలంలోని దువ్వూరు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 908 ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుదారులకు అందజేశారు. ఎంపీడీఓ గోపి, డీటీ అశోక్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దేవసహాయం, వైఎస్సార్‌సీపీ నాయకులు సూరి మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వావిలేరులో..

చేజర్ల: మండలంలోని వావిలేరు సచివాలయ పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కో-ఆర్డినేటర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు, మైపాటివారికండ్రిక సర్పంచ్ ఎం.పెంచలయ్య, నాయకులు ఎం వెంకటరత్నం, పెంచలరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, ఈఓపీఆర్‌డీ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో

మండలంలోని లింగంగుంట సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలను ముధుసూదన్‌రావు తెలిపారు. తహసీల్దార్ లక్ష్మీనరసింహం, బెడుసుపల్లి సర్పంచ్ బోయపాటి లక్ష్మి, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, మధు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం కోసమే జగనన్న సురక్ష

ఉదయగిరి: ప్రజల సంక్షేమం కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షుడు కల్లూరి రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనరు కె.కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జి.చెరువుపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ పి.గీత, తహసీల్దార్ జగదీష్‌బాబు, ఎంపీడీఓ మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

దుత్తలూరు: జగనన్న సురక్షతో ప్రజల వద్దకే పాలన వచ్చిందని పలువురు వక్తలు అన్నారు. శనివారం మండలంలోని సోమలరేగడ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష నిర్వహించారు. అనంతరం పలువురికి పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండాల చెంచురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, మల్లవరపు రామ్మోహన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, ఏఓ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

వరికుటపాడు: గ్రామ ప్రజల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని వరికుంటపాడు జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర అన్నారు. శనివారం మండలంలోని రామాపురం సచివాలయం వద్ద జగనన్న సురక్ష నిర్వహించారు. అనంతరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీఓ విజయభాస్కర్‌రావు, సచివాలయ కన్వీనర్లు డి.చెన్నారాయుడు, మధు, పి.నరసింహారావు, పీఆర్ ఏఈ నందకిషోర్, వర్క్ఇన్‌స్పెక్టర్ నాయబ్ పాల్గొన్నారు.

వింజమూరులో..

వింజమూరు: వింజమూరు సచివాలయం-3లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ ఎస్ సృజన అధ్యక్షతన జరిగింది. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అనంగి రమణయ్య, ఉపసర్పంచ్ ఎం.విజయలక్ష్మి, కార్యదర్శి గడ్డం నరేంద్ర పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లపల్లిలో..

కొండాపురం: మండలంలోని పార్లపల్లి సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్లపల్లి సర్పంచ్ పెనుబాకుల శైలజ, భీమవరప్పాడు సర్పంచ్ విడవలపాటి ఈశ్వరమ్మ మాట్లాడారు. లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకణ పత్రాలు అందించారు. తహసీల్దార్ హుస్సేన్, నాయకులు పెనుబాకుల రవీంద్రరెడ్డి, విడవలపాటి మాల్యాద్రి, రామారావు, రాజా, పంచాయతీ కార్యర్శులు ప్రదీప్, మహేంద్ర, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

కావలి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తాళ్లపాళెం సర్పంచ్ కటికాళ్ల సురేష్ తెలిపారు. మండలంలోని తాళ్లపాళెం సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నవానికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మాధవరెడ్డి, ఎంపీడీఓ ఏవీ కృష్ణమోహన్, ఎంపీటీసీ అరగల కవిత, ఉద్యానవనశాఖ అధికారి సుధామయి, ఏపీఎం కాంతరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొండూరులో..

కలిగిరి: మండలంలోని పెద్దకొండూరులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 476 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఆర్ కళాధర్‌రావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకటసత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కొండాపురం: పార్లపల్లిలో..



కావలి: తాళ్లపాళెంలో..



కలిగిరి: పెద్దకొండూరులో..